ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -97 శనివారం 25 జులై 2026

# పిల్లలే భవిష్యత్ ఆస్తి

**రంపచోడవరంలో తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల భేటీలో సిఎం చంద్రబాబు**

**పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం -ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు**

**విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది**




**రంపచోడవరం,జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** పిల్లలు ఆనందంగా చదువుకోవడానికి ఏర్పాట్లు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రంపచోడవరంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత లేదన్నారు. విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని అన్నారు. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను ప్రయోజకులుగా చేయడం టీచర్ల బాధ్యతన్నారు. పిల్లలందరికీ పౌష్టికాహారం ఇస్తున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమంలో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి అని సీఎం తెలిపారు. పిల్లలు పుడితే భారం కాదని.. ఆదాయంగా మార్చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం డబ్బులు ఇస్తున్నామన్నారు. 67 లక్షల మంది పిల్లలకు రూ.10,120 కోట్లు జమ చేస్తున్నామని 2లో...



# 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా..

**పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం.. -పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం**

**దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు**

**నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు**



**న్యూఢిల్లీ,జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, మిగతా 2లో...

# గుంతకల్లు-బళ్లారి రైల్వే లైన్ విస్తరణ



**గుంతకల్లు-బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్లు..**

**రూ.1264 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా**

**ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని మూడు జిల్లాలకు చేకూరనున్న లబ్ధి**

**భారీగా పెరగనున్న సరుకు రవాణా సామర్థ్యం, తగ్గనున్న రద్దీ**

**2028-29 నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యం**

**న్యూఢిల్లీ,జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని కీలకమైన రైల్వే జంక్షన్ గుంతకల్లు మీదుగా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గుంతకల్లు-బళ్లారి సెక్షన్‌లో మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా మిగతా 2లో...

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం

**నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ**

**నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం**

**ప్రధాన్ రాజీనామాపై శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరిన కేంద్రం**

**మంత్రి రాజీనామా చేస్తేనే ఆందోళన విరమిస్తామని విద్యార్థుల స్పష్టీకరణ**

2లో.



# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు**

**పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ**

**క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్,జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం మిగతా 2లో...



# ఎన్‌టీఏ ప్రక్షాళన..

**47 మంది అధికారులపై వేటు**

**విశ్వసనీయతను పునరుద్ధరించే చర్యల్లో భాగంగా 47 మంది అధికారుల తొలగింపు**

**పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానంలోనూ సంస్కరణలు**

**నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు భారీ మార్పులకు సన్నాహాలు**




2లో.

# పవన్ కోసం కలసి పనిచేద్దాం

**: నాదెండ్ల మనోహర్ పిలుపు!**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని జనసైనికులకు నాదెండ్ల పిలుపు**

**గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టాలని హితవు**

**అన్ని పదవులు ఒకేసారి ఆశించవద్దన్న మనోహర్**




2లో.

# కుంకీ ఏనుగులకు స్వాగతం

**విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో పంట పొలాలను నాశనం చేస్తున్న ఏనుగులు**

**పలమనేరు నుంచి పార్వతీపురం జిల్లాకు బయలుదేరిన రెండు కుంకీ ఏనుగులు**

**పూలమాలలు వేసి స్వాగతం పలికిన పవన్ కల్యాణ్**

విజయవాడ,**జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న అడవి ఏనుగుల గుంపును అదుపు చేసేందుకు అటవీశాఖ కుంకీ ఏనుగులను రంగంలోకి దించింది. ఈ నేపథ్యంలో పలమనేరు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు బయలుదేరిన 'జయంత్', 'అభిమన్యు' అనే రెండు కుంకీ ఏనుగులకు మంగళగిరిలోని మిగతా 2లో...



# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

**విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్**

**నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య**

**ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారన్న బండి సంజయ్**

**హైదరాబాద్,జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని మిగతా 2లో...



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No: /2023/87888



# కుంకీ ఏనుగులకు స్వాగతం

**మొదటిపేజీ తరువాయి**

తన క్యాంపు కార్యాలయం వద్ద ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా స్వాగతం పలికారు.కుంకీ ఏనుగులకు పూలమాలలు వేసి, స్వయంగా చెరుకు గెడలను ఆహారంగా తినిపించిన పవన్ కల్యాణ్... వాటికి వీడ్కోలు పలికారు. ఈ రెండు కుంకీ ఏనుగులను మొదట పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపునకు తరలించి, అక్కడి నుంచి అడవి ఏనుగులు తిరుగుతున్న ప్రాంతాలకు తీసుకెళ్లి వాటిని నియంత్రించేందుకు అటవీ అధికారులు పక్కా ప్రణాళిక రూపకల్పన చేశారు. జయంత్, అభిమన్యులకు గతంలో కూడా ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించిన అనుభవం ఉండటంతో అధికారులు మొదట వీటినే రంగంలోకి దించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఒడిశా సరిహద్దుల నుంచి ఏనుగులు రాష్ట్రంలోకి వచ్చి పంటలను నాశనం చేస్తున్నందున, ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమన్వయం చేసుకోవాలని సూచించారు. అవసరమైతే ఒడిశా నుంచి కూడా మరికొన్ని కుంకీ ఏనుగులను రప్పించి ఏనుగుల దాడులకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఆలోగా మన వద్ద ఉన్న కుంకీలతోనే జనవాసాల్లోకి వచ్చిన ఏనుగులను వీలైనంత త్వరగా తిరిగి అడవుల్లోకి మళ్లించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# పవన్ కోసం కలసి పనిచేద్దాం

## : నాదెండ్ల మనోహర్ పిలుపు!




విజయవాడ,**జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా జనసేన శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పార్టీలో అంతర్గత విబేధాలకు, గ్రూపు రాజకీయాలకు ఏమాత్రం తావులేకుండా అందరూ కలసికట్టుగా పనిచేయాలని స్పష్టం చేశారు. "మనమంతా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వం కోసమే పనిచేస్తున్నాం.. వ్యక్తిగత వర్గాలు వద్దే వద్దు" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.గత కార్పొరేషన్ ఎన్నికల్లో అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ జనసేన ధైర్యంగా నిలబడిందని, విజయవాడలోని 39 డివిజన్లలో పోటీ చేసి సుమారు 50 వేల ఓట్లు సాధించడమే పార్టీకి ఉన్న క్షేత్రస్థాయి బలానికి నిదర్శనమని అన్నారు. ఆ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల శ్రమను పార్టీ ఎప్పటికీ మరువదని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు కేవలం సింబల్ పైనే ఆధారపడకుండా, వ్యక్తిగత విశ్వసనీయతను, ప్రజలతో అనుబంధాన్ని పెంచుకోవాలని సూచించారు. కేవలం కార్లలో తిరుగుతూ పెద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టినంత మాత్రాన ఓట్లు రావని, సమస్యల పరిష్కారంలో భాగమైనప్పుడే ప్రజలు మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు.ప్రస్తుతం జనసేన ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నందున అన్ని పదవులను ఒకేసారి ఆశించడం సరికాదని, దశాబ్దాలుగా ఉన్న ఇతర కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ క్రమంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో సోషల్ మీడియా వేదికగా జనసేన పార్టీపై, పవన్ కల్యాణ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను, దుష్ప్రచారాన్ని కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## ఎన్‌టీఏ ప్రక్షాళన.. 47 మంది అధికారులపై వేటు

**న్యూఢిల్లీ,జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):**

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రక్షాళన దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సంస్థ విశ్వసనీయతను పునరుద్ధరించే లక్ష్యంతో ఎన్‌టీఏలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే సుమారు 47 మంది అధికారులను విధుల నుంచి తొలగించింది.రాబోయే నెల రోజుల్లో ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తికానున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో భవిష్యత్తులో ఎలాంటి లీకేజీలకు, అవకతవకలకు తావులేకుండా అత్యంత పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే తొలగించిన 47 మంది అధికారులతో పాటు, మరికొందరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానాన్ని కూడా పూర్తిగా మార్చాలని, అంతర్గత నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని భావిస్తోంది.ఈ ఏడాది జరిగిన నీట్-యూజీ పరీక్షలో పేపర్ లీక్ కావడం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంటులో విపక్షాల నిరసనలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో సుమారు 22 లక్షల మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. పరీక్షల నిర్వహణ వ్యవస్థను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ప్రస్తుతం ఈ చర్యలు చేపడుతోంది.

తాజా మార్పులు కేవలం స్వల్ప సర్దుబాట్లు కాదని, వ్యవస్థను సమూలంగా మార్చే 'ఫండమెంటల్ రీసెట్' అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నీట్, జేఈఈ మెయిన్, సీయూఈటీ వంటి 15 నుంచి 20 కీలక జాతీయ స్థాయి పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహిస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే ఈ ప్రవేశ పరీక్షల పవిత్రతను కాపాడటమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశం.

# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

**మొదటిపేజీ తరువాయి**

కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు.

నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు.ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

## 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా..

**మొదటిపేజీ తరువాయి**

రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు.దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**మొదటిపేజీ తరువాయి**

దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పిల్లలే భవిష్యత్ ఆస్తి






**మొదటిపేజీ తరువాయి**

చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనే 5 లక్షల మందికి రూ.664 కోట్లు జమ చేస్తున్నామన్నారు. గిరిజనులకు ఐఐటీలో ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఆగస్టు నుంచి సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సోలార్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించి జీవన ప్రమాణాలు పెంచుతామని వెల్లడించారు. పది లక్షల కోట్లు అప్పులు ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య పైనే ఎక్కువ దృష్టి సారించినట్లు తెలిపారు. పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి. పిల్లలు పుడితే భారం కాదు.. ఆదాయంగా మార్చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాల్లోనే 5లక్షల మందికి రూ.664 కోట్లు వారి ఖాతాల్లో వేశామని చెప్పారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని ధ్యేయంగా పెట్టుకున్నాం. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే అభివృద్ధిని నడిపిస్తున్నాం. పీ4 కార్యక్రమంతో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నాం. అప్పులు కాదు.. ఆదాయాన్ని పెంచాలి. పిల్లలు సమాజానికి ఉపయోగపడాలి. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది. విద్యా వ్యవస్థకు వెన్నెముక ఉపాధ్యాయులు. సమాజంలో టీచర్లకు మంచి గుర్తింపు ఉంది. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. పిల్లలు ఆనందంగా ఉంటే బాగా చదువుతారు. అందుకే వారికి పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆగస్టు నుంచి సంజీవని ప్రాజెక్టు రాబోతోందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ దిశగా ఇప్పటికే బలమైన అడుగులు వేస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం ఆర్థికసాయం మాత్రమే కాదని.. తల్లిని, గురువును గౌరవించడమే దీని అసలు లక్ష్యమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పాఠశాలల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చర్చించేందుకు ఏర్పాటు చేసిన వేదిక ఈ మెగా పీటీఎం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తానని సీఎం చంద్రబాబుకు హామీ ఇచ్చానని.. అది తన ఒక్కడి వల్లే సాధ్యం కాదన్నారు. దీనికోసం తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అనుసంధానం కావాలని చెప్పారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం

**మొదటిపేజీ తరువాయి**

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

"రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, శాంతియుత నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం, మంత్రి రాజీనామా విషయంలో మాత్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరినట్లు కాక్రోచ్ జనతా పార్టీ తెలిపింది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తే లేదని సీజేపీ నేతలు అశు తోష్ రాంకా, అభిజీత్ దీప్కే తేల్చి చెప్పారు.

ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని బదిలీ చేసి, కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించింది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర విద్యా సంబంధిత అంశాలపై సోషల్ మీడియాలో చురుకుగా వ్యవహరిస్తూనే, పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను షేర్ చేస్తున్నారు.

# హిమాచల్‌లో విషాదం..

## టాటా సుమోపై కొండచరియలు విరిగిపడి 13 మంది మృతి

**జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):**

హిమాచల్ ప్రదేశ్‌లోని మారుమూల లాహౌల్-స్పితి జిల్లాలో శుక్రవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో ఓ టాటా సుమో వాహనం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆ వాహనం కుల్లు నుంచి పంగికి ప్రయాణిస్తోంది.ఉదయ్‌పూర్-కిల్లార్ రహదారిలోని కదు నల్లా సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. అంతకుముందు రోజు కొండచరియలు విరిగిపడటంతో అధికారులు ఈ మార్గాన్ని మూసివేశారు. దీంతో ప్రయాణికులతో ఉన్న ఆ వాహనం టిండి గ్రామంలో రాత్రంతా నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం అధికారులు మార్గాన్ని పునరుద్ధరించడంతో టాటా సుమో తన ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించింది. అయితే, ప్రయాణం మొదలైన కొద్దిసేపటికే భారీ బండరాళ్లు వాహనంపై పడటంతో ఈ పెను ప్రమాదం సంభవించింది.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, జిల్లా యంత్రాంగం మరియు విపత్తు ప్రతిస్పందన బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంలో 13 మంది మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మృతుల వివరాలను సేకరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



# గుంతకల్లు-బళ్లారి రైల్వే లైన్ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి**

ఊపింది. ఈ విస్తరణ పనుల కోసం మొత్తం రూ.1,264 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు కేంద్రం అధికారికంగా ప్రకటించింది.

ఈ మల్టీట్రాక్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. దీని ద్వారా భారతీయ రైల్వే నెట్‌వర్క్ సుమారు 46 కిలోమీటర్ల మేర విస్తరించనుంది. 2028-29 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కొత్త లైన్ల నిర్మాణం వల్ల దాదాపు 99 గ్రామాలకు మెరుగైన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాంతాల్లోని సుమారు 7 లక్షల మంది ప్రజలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. అంతేకాకుండా, బళ్లారి కోట, శ్రీ కుమార స్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలకు రైలు సౌకర్యం మరింత మెరుగుపడుతుంది.

గుంతకల్లు-బళ్లారి మార్గం ఇనుప ఖనిజం, డోలమైట్, సున్నపురాయి, ఉక్కు, బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు వంటి నిత్యావసర సరుకుల రవాణాకు అత్యంత కీలకమైనది. ఈ లైన్ల సామర్థ్యం పెంచడం ద్వారా ఏటా అదనంగా 16.22 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఈ మార్గంలో రద్దీ తగ్గి, రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయి.పర్యావరణ హితమైన రవాణా విధానంగా రైల్వే నెట్‌వర్క్ విస్తరణ దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. ఈ ప్రాజెక్టు ద్వారా దేశ చమురు దిగుమతులు ఏటా 1.32 కోట్ల లీటర్ల మేర తగ్గుతాయని, కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు 6.67 కోట్ల కిలోలు తగ్గుతాయని తెలిపింది. ఇది 0.27 కోట్ల చెట్లను నాటడంతో సమానమని వివరించింది. పీఎం-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు, ప్రజలు, వస్తువులు, సేవల కదలికలకు అతుకులు లేని కనెక్టివిటీని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి జరిగి, ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజలు 'ఆత్మనిర్భర్'గా మారతారని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# బంద్ లో తీవ్ర ఉద్రిక్తత





కళాశాల ప్రధాన గేటు వద్ద తోపులాట
-విద్యార్థి నాయకులను అడ్డుకున్న పోలీసులు
పోలీసులకు విద్యార్థి నాయకులకు మధ్య వాగ్వాదం
-దేశవ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు

**అనంతపురం ప్రతినిధి, జూలై 24,(రిపబ్లిక్ న్యూస్):** ఢిల్లీలో నీట్ ప్రపంచ పత్రాలు లీకైన సందర్భంగా జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యార్థి సంఘాలు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథంలో అనంతపురం నగరంలోని కేఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు పోలీసులు మధ్య తోపులాట తీవ్ర ఉద్రుక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాల యూనియన్ నాయకులు కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలోకి చొచ్చుకుపోయేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అడ్డుకోవడం జరిగింది. దీంతో విద్యార్థి సంఘాల నాయకులకు పోలీసులకు వాగ్వాదం తోపులాట జరిగింది.

విద్యార్థి సంఘాల నాయకులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కళాశాల ప్రధాన గేటు ముందు ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఐక్య విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు బంద్ నిర్వహించారు.

**కార్పొరేట్ శక్తులకే కేంద్ర ప్రభుత్వం అమ్ముడు పోయింది**

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పృద్వి మాట్లాడారు నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున ఐక్య విద్యార్థి విభజన విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా గురువారం అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నీట్ పేపర్ లీకేజీ అంశాన్ని ఖండిస్తూ విద్యా సంస్థల ఎదుట బంద్ నిర్వహించారు. దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ, విద్యార్థుల జీవితాలను





నాశనం చేస్తూ ఈ రోజున కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, వాటిని ఐక్య విద్యార్థి సంఘాలుగా యువజన సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 సంవత్సరాలు అయిందని అయితే అనేక దఫాలుగా నీట్, టెట్ పేపర్లు లీక్ అయిన పరిస్థితి దేశంలో ఉండేటువంటి ప్రజలు, విద్యార్థులు, యువజనులు ఖండించారని, కేంద్ర ప్రభుత్వాన్ని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచన చేయడం లేదని మండిపడ్డారు. ఈ రోజు కేవలం కార్పొరేట్ శక్తులకే కేంద్ర ప్రభుత్వం అమ్ముడు పోయింది. కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం చేస్తుందన్నారు. తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా నీట్ పరీక్షను ఆన్లైన్ విధానంలో నిర్వహించాలనిడిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

**లాఠీ ఛార్జ్ చేయడం అంటే..రాజ్యాంగాన్ని కూలదోయడమే**

ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా అత్యున్నత మైనటువంటి పరీక్ష నీట్ పేపర్ ల లీకేజీ తో డబ్బులు సంపాదించుకోవడం కోసం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2026విద్యా సంస్థల కు సంబంధించిన నీట్ పరీక్షను మ్యానువల్ గా నిర్వహించడంతో దేశంలో ఉన్న విద్యార్థుల ప్రాణాలు తీయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకొందని దుయ్యబట్టారు. పేపర్ లీకేజీ కారణంతో దేశవ్యాప్తంగా దాదాపు 23 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే .. జనతా కాక్రోచ్ పార్టీ దేశంలో ఉన్నటువంటి విద్యార్థులు, యువత అందరూ కూడా దేశ రాజధాని ఢిల్లీకి చేరుకుని పేపర్ లీకేజీ కి కారణమైనటువంటి ధర్మేంద్ర రాజీనామా చేయాలని 60 రోజుల నుంచి పోరాటం చేస్తుంటే .. దేశంలో రాజ్యాంగంలో ఉన్నటువంటి వాక్ స్వాతంత్రాన్ని కాలరాస్తూ.. బిజెపి ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని .. ఆర్ఎస్ఎస్ గూండాలను ముఫ్టీలో దింపి విద్యార్థుల నాయకులపై లాఠీ ఛార్జ్ చేయడం అంటే.. ఈ దేశంలో ఉన్న రాజ్యాంగాన్ని కూలదోయడమే అని, వాక్ స్వతంత్రాన్ని రద్దు చేయడమేనని బిజెపి ప్రభుత్వం కట్టుకుందని దేశ ప్రజలందరూ అర్థం అవుతుందన్నారు. ప్రధానంగా నీట్ పేపర్ లీకేజీ కి కారణం అయినటువంటి ధర్మేంద్ర రాజీనామా చేయాలన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వంటి నీట్ పరీక్ష ఉందో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో నిర్వహించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఆన్లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## నీట్ లీకేజీపై నిరసనకు మద్దతు

**కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి - ఏపీ పీటీఎల్ఎఫ్ డిమాండ్**



**అనంతపురం క్రైమ్, జూలై 24,(రిపబ్లిక్ న్యూస్):** నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (ఏపీ పీటీఎల్ఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌కు సంఘం నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ పీటీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుంచి వివిధ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అనేక పేపర్ లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. దీంతో కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని, 2024 నుంచి వరుసగా నీట్ పరీక్షల్లో అవకతవకలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించడం లేదని విమర్శించారు.నీట్ పేపర్ లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) పనితీరుపై సమగ్ర విచారణ జరిపి అవసరమైన సంస్కరణలు చేపట్టాలని కోరారు. పరీక్షల్లో అవకతవకల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసుల దాడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల గొంతు నొక్కే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డి. పోతురాజు, జిల్లా నాయకులు డి. ఆనంద్‌బాబు, ఆదికేశవ, బి. గోపీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

**తురకపల్లి పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం**

**విద్యార్థుల భవిష్యత్ కోసం కలిసి పనిచేద్దాం: ఎంపీడీవో టు నరసింహారెడ్డి**




**గుత్తి, జూలై 24: (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి మండలం తురకపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో టు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడడంతో పాటు ఇంటి వద్ద చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, పరిశుభ్రత, మౌలిక వసతులు తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారు ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని ఎంపీడీవో టు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి. రఫీక్, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్,విజయ్ భరత్ రెడ్డి, దత్తాత్రేయ,నాగిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, జయరాముడు, స్టోర్ డీలర్ వెంకటేశ్వర రెడ్డి,నాగేశ్వర రెడ్డి,సుబ్బారెడ్డి,కె. హనుమంతరెడ్డి, బూత్ కన్వీనర్ జె. శంకర్ స్టోర్ డీలర్ యన్. లక్ష్మీనారాయణ, ఎం .వీరేంద్ర,అంగన్‌వాడీ టీచర్లు, పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యం

**కల్లూరు 35 వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అవగాహన కార్యక్రమం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి**



**కల్లూరు ప్రతినిధి, జులై 24 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా రంగంలో పారదర్శకత, నాణ్యత, బాధ్యతాయుత వ్యవస్థను ఏర్పరచే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్" 4.0 కార్యక్రమం లో భాగంగా కర్నూలు జిల్లా కల్లూరు మండలం అర్బన్ 35 వ వార్డ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే,టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు,సూచనలు,సమస్యలను వినిపించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, పాఠశాలఅధ్యాపక వర్గాలతో సమన్వయం ఉంటేనే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లల చదువు పై దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను తెలియజేశారు. నాణ్యమైన విద్యను అందించడం , విద్యా పరంగా తలిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా ఉండి విలువలతో కూడిన విద్యా ప్రమాణాలు పెంచుటకు ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ పెట్టడం వెనుక ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వసతి,సదుపాయాలు,విద్యా సంస్థల్లో తీసుకుంటున్న పారదర్శక చర్యలు,డిజిటల్ లెర్నింగ్, ఇంగ్లీష్ మీడియం విద్యను బలోపేతం చేసే చర్యలు,పాఠశాల భవనాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతుల కార్యక్రమాలు వంటి అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయుల కొరత ఉండకూడదనే ఉద్దేశ్యంతో మెగా డిఎస్సీ నిర్వహించిన ఘనత మంత్రి నారా లోకేష్ కి దక్కుతుందన్నారు.పాణ్యంలో నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తమ ప్రాధాన్యత అని, పిల్లల హాజరు శాతం పెంపు, విద్యార్థుల నేర్చుకునే స్థాయి మెరుగుపరచడం, తల్లిదండ్రుల్లో బాధ్యతా భావం పెంపొందించడం వంటి అంశాలపై అధికారులు, ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.ఎమ్మెల్యే తల్లిదండ్రులకు ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న అవకాశాలు, పథకాలు, విద్యారంగం మెరుగుదలకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. "ప్రతి విద్యార్థి భవిష్యత్తు వెలుగొందాలి, అందుకోసం ప్రభుత్వం, ఉపాధ్యాయులు,ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, ఏపీ బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ రావు,శ్రీశైలం బోర్డు సభ్యులు పీయూ మాదన్న,వార్డ్ నాయకులు రవి ప్రకాశ్ రెడ్డి, టైలర్ నాగరాజు,జంగాల సుంకన్న,పాఠశాల హెడ్ మాస్టర్ హుస్సేన్, పాఠశాల చైర్మన్ మహబూబ్ భాష,మహిళా నాయకురాలు శైలజ యాదవ్, రాములమ్మ, ఏంఈవో శ్రీనివాసులు,స్పెషల్ ఆఫీసర్ లు జప్రుల్ల, విజయ భాస్కర్ రెడ్డి,మరియు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు







## లిఫ్ట్ ఇరిగేషన్‌ను కాపాడేందుకు పాదయాత్ర

**ఈ నెల 30న న్యామద్దల వద్ద ప్రారంభం: ఉషశ్రీ చరణ్**

**కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది**

**వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**






**అనంతపురం ప్రతినిధి, జూలై 24,(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కాపాడాలని, కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తోందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే, పెనుగొండ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల వద్ద ఈ నెల 30 న హంద్రీనీవా కాలువ వద్ద నుంచి రైతులతో కలిసి పాదయాత్ర చేపట్టనున్నట్లు ఉషశ్రీ చరణ్ తెలిపారు. నగరంలోని వైసీపీ కార్యాలయంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

**సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రేవంత్ రెడ్డికి తాకట్టు**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాకట్టు పెడుతున్నారని, దీంతో రాయలసీమ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. ప్రాజెక్టు మూతపడితే రాయలసీమ మళ్లీ ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం వైసీపీ పోరాటం కొనసాగిస్తుందని, ఉమ్మడి నాలుగు జిల్లాల రైతులు పాదయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హంద్రీనీవా భూసేకరణకు పరిహారం చెల్లించడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేశారని ఉషశ్రీ పేర్కొన్నారు.

**నీటి ఎద్దడితో రాయలసీమ వ్యవసాయం సంక్షోభం**

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట రుణాల మాఫీ, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం వైసీపీదేనని చెప్పారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తాము చేపట్టిన అభివృద్ధిపై టీడీపీ ఎమ్మెల్యేలకు ఓపెన్ ఛాలెంజ్ ఇస్తున్నామని, రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు చేపట్టిన లైనింగ్ పనుల వల్ల భూగర్భ జలాలు ఇంకడం లేదని, బోర్లు ఎండిపోవడంతో లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రాయలసీమ సాగునీటి అంశంపై కమిటీ ఏర్పాటు చేసి సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు.

**కూటమి మాత్రం పనులను కాగితాలకే పరిమితం**

**రైతుల పొలాలకు నీరు అందించడంలో పూర్తిగా విఫలం**

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా, జీడిపల్లి, డిటిపి వంటి సాగునీటి ప్రాజెక్టులకు గత వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం పనులను కాగితాలకే పరిమితం చేసిందని మండిపడ్డారు. హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రస్తుతం లైనింగ్ తో రైతుల పంట పొలాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయన్నారు.అందులో భాగంగా భైరవానితిప్ప, అప్పర్ పెన్నార్, డిటిపి తదితర పనుల్లో భారీగా నిధుల దుర్వినియోగం జరిగిందని అన్నారు.మడకశిర, ఉరవకొండ, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రైతుల పొలాలకు నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు.

**పార్టీ అనుచరులకు కట్టబెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం**

హిందూపురం నియోజకవర్గంలో కాంట్రాక్టు పనులను అధికార పార్టీ అనుచరులకు కట్టబెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైసీపీ నేత వేనూరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కంటే కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే పాదయాత్రకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు.

## వన్ హెల్త్ కార్యక్రమంలో కర్నూలు జట్టుకు ప్రథమ బహుమతి

**'బ్రూసెల్లోసిస్ ఔట్‌బ్రేక్ ఇన్వెస్టిగేషన్ ప్రజెంటేషన్'లో ప్రతిభ చాటిన కర్నూలు బృందం - అభినందించిన అడిషనల్ డీఎంఈ, కేఎంసీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)** సమగ్ర ఆరోగ్య కార్యక్రమం వన్ హెల్త్" లో భాగంగా విజయవాడలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో "బ్రూసెల్లోసిస్ ఔట్‌బ్రేక్ ఇన్వెస్టిగేషన్ ప్రజెంటేషన్" విభాగంలో కర్నూలు బృందం ప్రథమ బహుమతి సాధించింది. ఈ విజయంతో కర్నూలు మెడికల్ కళాశాల ఖ్యాతి మరింత పెరిగింది.

గత మూడు నెలలుగా దశలవారీగా నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం చివరి విడత ఈ నెల 21 నుంచి 23 వరకు విజయవాడలో జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. అరుణ మెంటార్‌గా వ్యవహరించగా, జిల్లా సర్వైలెన్స్ అధికారి (డీఎస్ఓ) విశ్వేశ్వర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్, వెటర్నరీ వైద్యురాలు డా. కార్తిక లక్ష్మి, ఎపిడమియాలజిస్ట్ వేణుగోపాల్ సభ్యులుగా పాల్గొన్నారు.అదేవిధంగా కర్నూలు మెడికల్ కళాశాల మైక్రోబయాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శరణ్య కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బృందం సమర్పించిన "బ్రూసెల్లోసిస్ ఔట్‌బ్రేక్ ఇన్వెస్టిగేషన్" ప్రజెంటేషన్‌కు ప్రథమ స్థానం లభించడం విశేషం.ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కళాశాల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ విజేతల బృందాన్ని అభినందించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డా. సిందియా శుభప్రద ఆధ్వర్యంలో ప్రొఫెసర్ డా. వాల్మీకి శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. రేణుక తదితరులు ప్రిన్సిపల్‌ను కలిసి ఈ విజయాన్ని పంచుకున్నారు.విజయవాడలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ రెస్పాన్స్ ఫీల్డ్ ఎపిడెమియాలజీ ప్రోగ్రామ్ ను జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం కేంద్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు పశుసంవర్ధక & పాల ఉత్పత్తుల శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రథమ బహుమతి సాధించడం కర్నూలు మెడికల్ కళాశాలకు గర్వకారణమని వైద్యులు, అధ్యాపకులు పేర్కొన్నారు.

## చిప్పగిరి జూనియర్ కళాశాల నందు ఆత్మీయ సమావేశం




**చిప్పగిరి, జూలై, 24,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి స్థానిక జూనియర్ కళాశాల నందు శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రిన్సిపల్ వరదరాజులు లెక్చరర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు, లెక్చరర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చదువుకోవడం వలన మంచి విజ్ఞానాన్ని సంపాదించు కోవచ్చని, కళాశాల నందు చదువుకున్న ప్రతి విద్యార్థి మంచి హోదాలలో పనిచేస్తున్నారని, మీరు కూడా బాగా చదువుకుని ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి యూసుఫ్,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు బీజేపీ సన్నద్ధం

### -అసెంబ్లీ కార్యాలయం నుంచే పార్టీ కార్యకలాపాలు -బీజేపీ నేతలు



**ఎమ్మిగనూరు, జూలై 26 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఎమ్మిగనూరులో స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అసెంబ్లీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ఇన్‌చార్జి విట్టా రమేష్, గురురాజ్ దేశాయ్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై విమర్శలు చేశారు. దేశంలో అల్లర్లు సృష్టించే శక్తులకు కాంగ్రెస్ పార్టీ సహకరిస్తోందని ఆరోపించారు.నీట్ పరీక్షల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు రీ-ఎగ్జామ్ నిర్వహించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అనేక పేపర్ లీకేజీ ఘటనలు జరిగినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.రాష్ట్రంతో పాటు జిల్లాలో కూడా బీజేపీ బలోపేతమవుతుండటాన్ని కొందరు జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మిగనూరు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం నేపథ్యంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఇకపై అసెంబ్లీ కార్యాలయం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో బీఎల్ నారాయణ, రామకృష్ణ, మహిళా మోర్చా నాయకురాలు పద్మతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్పరిలో సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### 'సంజీవని' కార్యక్రమ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 25న కర్నూలు జిల్లా ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించనున్న పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న 'సంజీవని' కార్యక్రమం నేపథ్యంలో హెలిప్యాడ్, బహిరంగ సభా వేదిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ఏర్పాట్లను కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంజీవని కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను సంప్రదించిన అనంతరం అవసరమైతే వర్చువల్ విధానంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులతో నేరుగా సంప్రదింపులు జరిపే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని తెలిపారు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రజలు నిపుణుల వైద్య సలహాలు పొందగలరని పేర్కొన్నారు.కార్యక్రమం అమలులో భాగంగా ఇప్పటికే ఐడీ నమోదు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం 'సురక్షిత మాతృత్వం' 'ఉమ్మడి పేరెంటింగ్' అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. గర్భధారణ సమయంలో బాధ్యత తల్లిదే కాకుండా తండ్రిదీ సమానమే అన్న భావనను ప్రజల్లో పెంపొందించడమే షేర్డ్ పేరెంటింగ్ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమానికి ఆస్పరి మండల కేంద్రం వేదిక కావడం జిల్లాకు గౌరవకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు.ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఎంహెచ్‌వో డా. కామేశ్వర ప్రసాద్, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతి

### పాఠశాలలో పీటీఎం అవగాహన సమావేశం -ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం సంక్షేమం, జూలై 24,(రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని మొదటి రోడ్డులో ఉన్న శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పీటీఎం (పేరెంట్‌టీచర్ మీటింగ్) అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

**'తల్లికి వందనం' ద్వారా రూ.65 కోట్లు ఆర్థిక సహాయం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పీటీఎంలను గత ఏడాది నుంచి కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో విద్య వ్యవస్థ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, షూస్, ఇతర అవసరమైన సామగ్రిని విద్యార్థులకు అందజేస్తూ వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గిస్తోందని చెప్పారు. విద్యాశాఖకు సుమారు రూ. 10 వేల కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందని వెల్లడించారు.'షైనింగ్ స్టార్' కార్యక్రమం కింద 200 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అలాగే 'తల్లికి వందనం' పథకం ద్వారా జిల్లాలో విద్యార్థుల తల్లులకు రూ. 65 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో నగర కమిషనర్ జస్వంత్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్, మండల విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### చిప్పగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు

# ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు ,మండల కన్వీనర్ కొండా పురుషోత్తం,





**చిప్పగిరి, జూలై, 24,( రిపబ్లిక్ న్యూస్)** ? స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు శుక్రవారం ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం ప్రిన్సిపల్ సౌజన్య ఎంఈఓ సావిత్రమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, ఆట,పాట,లతో విద్యార్థినులు తమ ప్రతిభను కనబరిచారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, జనార్ధన్ స్వామి,క్లస్టర్ ప్రభాకర్, పాల్గొన్నారు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మార్చే గొప్ప శక్తి అని చదువుతూనే మనిషి సమాజంలో తానేమిటో నిరూపించుకునే చైతన్యాన్ని పొందుతారని చదువు జీవితానికి వెలుగునిస్తుందని, ప్రతి విద్యార్థిని తల్లికి తల్లికి వందనం కింద 15 వేలు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రతి ఇంటిలో ఉన్న చదువుకున్న పిల్లవాడికి ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కల్పించారని తెలిపారు, అనంతరం విద్యా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యే నిజమైన సంపద, జ్ఞానమే శాశ్వత శక్తి

### తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి




**చిప్పగిరి, జూలై ,24 ,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొన్నారు, అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ

మనిషి జీవితంలో చదువు అనేది ఒక వెలుగు లాంటిది. ఇది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, వ్యక్తిని సరైన దారిలో నడిపిస్తుంది. చదువు వల్ల మనకు మంచి ఉద్యోగం వస్తుంది, సమాజంలో గౌరవం లభిస్తుంది, మరియు మన కాళ్ల మీద మనం నిలబడగలమని,

పేదరికాన్ని తరిమికొట్టే ఏకైక అస్త్రం చదువు అని, మనం పిల్లలకు ఇచ్చే అతి గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని, చదువు ప్రాముఖ్యత పై ముఖ్యమైన అంశాలు పేదరిక నిర్మూలనకు కేవలం చదువు ద్వారా మాత్రమే పేదరికం శాశ్వతంగా తొలగిపోతుందని, విద్యా విభాగంలో అనేకమైన సంస్కరణలు చేపట్టడం జరిగింది అని,చదువే గొప్ప ఆస్తి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు ఇవ్వలేక పోవచ్చు కానీ, నాణ్యమైన చదువును అందిస్తే అదే వారి జీవితాన్ని మారుస్తుందని భావించి ప్రపంచ స్థాయి విద్య, పేద పిల్లలకు కూడా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ బడులలో మార్పులు తెచ్చారు అని, అంగన్‌వాడీల నుంచి కళాశాలల వరకు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, బడుల రూపురేఖలను పూర్తిగా మార్చారని ఉద్ఘాటించారు.

చదువు అనేది మనిషికి జ్ఞానాన్ని, వినయాన్ని, మంచి భవిష్యత్తును ఇచ్చే నిజమైన ఆయుధం అని ,ఇది సమాజ అభివృద్ధికి, వ్యక్తిగత ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని,జ్ఞానం, విజ్ఞానం, చదువు మనకు ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది అని,మంచి చెడుల మధ్య తేడాను దేశానికి ఒక మంచి సంపదలాంటి వారు. ఇది పేదరికాన్ని దూరం చేస్తుందనీ,ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకొని మీ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటారని ఆశిస్తూ మీ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఉన్నాను అని, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థినులు, విద్యార్థినులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

### ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలంటూ ఆళ్లగడ్డ సర్కిల్లో నిరసన -ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్.




**ఆళ్లగడ్డ జూలై ,24 ,(రిపబ్లిక్ న్యూస్)** నీట్ పేపర్ లీకేజ్ కి కారకుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక మరియు సిపిఎం, కాంగ్రెస్, ఎస్ డిపిఐ ల ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీకి కారకుడు అయిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై పోలీస్ లాఠీచార్జి, టియర్ గ్యాస్ ద్వారా దాడులు నిర్వహించి పలు విద్యార్థులు తీవ్రంగా గాయపడడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, పోలీసుల దాడుల్లో గాయపడిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వికలాంగుల , మాల మహానాడు, బిసి , మాలల సంక్షేమ సంఘం, రైతు, కార్మిక, సిఐటియు సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొంతమంది సంపన్నులకు వైద్య విద్యను అందించడం కోసం నీట్ పేపర్లను లీకేజీ చేయించి కోట్ల రూపాయలు దండుకుంటుందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపిన విద్యార్థులపై ఢిల్లీలో అక్రమంగా అమానుసమైన దాడులు చేయించిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం మాట్లాడే హక్కు, నిరసన తెలిపే హక్కు ను లేకుండా బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. అనేకమంది రైతుల, కూలీల, కార్మికుల పిల్లలు నీట్ లో జరిగిన లీకేజీలను ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేని కేంద్ర ప్రభుత్వం, అప్రజాస్వామీకంగా దాడులు చేయించడం సిగ్గుచేటు అన్నారు. గురువారం రాత్రి నుండి విద్యార్థి సంఘాల నాయకుల ఇళ్ల పైన పోలీసులు దాడి చేసి బలవంతంగా విద్యార్థి సంఘాల నాయకులను మరియు ప్రజా సంఘాల నాయకులను పోలీస్ స్టేషన్లకు తరలించడం అన్యాయమని, అరెస్ట్ చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అధికార తెలుగుదేశం, జనసేన, ప్రతిపక్ష వైయస్ కాంగ్రెస్ పార్టీలు విద్యార్థులపై దాడి పట్ల తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పెన్నం సుధాకర్, జిల్లా నాయకులు కరుణాకర్, మాల మహానాడు జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఓబులేష్ , రాజేష్ బీసీ సంఘం నాయకులు వెంకట సుబ్బయ్య, వికలాంగుల సంఘం అధ్యక్షులు మరియదాసు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బరగోడ్ల హుస్సేన్ బాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు శంశుల్ హాక్, జిల్లా నాయకులు శ్రీనివాస యాదవ్, ఎస్ డిపిఐ నంద్యాల జిల్లా నాయకులు కలాం , జాఫర్ ఆళ్లగడ్డ నాయకులు ముక్తార్ తదితరులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పూర్తిగా రైతులకు , విద్యార్థులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని, భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సురేష్, జి శంకర్, సిఐటియు నాయకులు శ్రీనివాసులు, యాదవ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ రమణ, నేలపాడు గుండు షా తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ 4.0 నిర్వహణ

### - కేజీబీవీ ప్రిన్సిపల్ ఎస్. శాంతి





**మంత్రాలయం, జులై, 24,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) హైస్కూల్‌లో శుక్రవారం "మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ 4.0 మీ బిడ్డల భవిష్యత్తు మా బాధ్యత" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మహేశ్వరి, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ హసీనా, కేజీబీవీ ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా పురోగతి, క్రమశిక్షణ, హాజరు, పరీక్షల ఫలితాలు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలపై తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహించాలని, పాఠశాలతో అనుసంధానం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లిదండ్రులు తమ సందేహాలను నివృత్తి చేసుకోగా, విద్యార్థుల అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ భ్రమరాంబ, రామకృష్ణ వేణి, అనసూయ ,సునీత తదితరులు పాల్గొన్నారు

# బీహార్‌కు చెందిన ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్

## రూ.1.40 లక్షల నగదు స్వాధీనం ప్రత్యేక బృందం చాకచక్యంతో నిందితుల పట్టివేత

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**
గత నెల కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించి, బీహార్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,40,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆదిత్యనగర్‌లోని ఉల్చాల రోడ్డులో నివాసముంటున్న ఓ వివాహిత ఉదయం 7 గంటల సమయంలో పాల ప్యాకెట్ కొనుగోలు చేసేందుకు సమీప కిరాణా దుకాణానికి వెళ్లిన సమయంలో, మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెల గొలుసును లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేపట్టారు. అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు, సాంకేతిక ఆధారాలు సేకరిస్తూ బీహార్ రాష్ట్ర క్రైమ్ డిటెక్టివ్ బృందాలతో సమన్వయం చేసుకున్నారు. సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో నిందితులు బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరంలోని బకార్గంజ్‌కు చెందిన రవి కుమార్ కేశరి మరియు దీప్ కుమార్ అలియాస్ అంకిత్ శర్మలుగా గుర్తించారు. ఎఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ పోసా శ్రీనివాసులు, హెచ్‌సీ జీనస్, పీసీ శ్రీనివాసులు, పీసీ మురళీధర్‌లతో కూడిన ప్రత్యేక బృందం పాట్నాకు వెళ్లి నిందితులను గాలించి అరెస్ట్ చేసింది. దర్యాప్తులో భాగంగా దొంగిలించిన బంగారు గొలుసును నిందితులు విక్రయించినట్లు గుర్తించిన పోలీసులు, ఆ విక్రయం ద్వారా వచ్చిన రూ.1,40,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.
పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తుతో అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ కేసు త్వరితగతిన ఛేదించబడినట్లు అధికారులు తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్

### ఆస్పరిలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పీహెచ్‌సీ పరిశీలన - భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై అధికారులకు ఆదేశాలు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించనున్న “సంజీవని” కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో భద్రతా, ఇతర ఏర్పాట్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పరిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వాహనాల పార్కింగ్ ప్రాంతం, ప్రజల రాకపోకల మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.
ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్, డీఎస్పీలు, సీఐలు, ఇతర పోలీసు అధికారులు, జిల్లా అధికారుల బృందం పాల్గొన్నారు.

# మీ బిడ్డల భవిష్యత్తు మా బాధ్యత

### - విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి -ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి







**ఎమ్మిగనూరు, జులై, 24,(ప్రజారిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరులోని శ్రీ మాచాని సోమప్ప జెడ్పీ హైస్కూల్ మరియు బనవాసి ఏపీఆర్జేసీ & ఏపీ ఆర్ ఎస్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0: మీ బిడ్డల భవిష్యత్తు మా బాధ్యత కార్యక్రమంలో కర్నూలు జాయింట్ కలెక్టర్ & అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ నూరుల్ ఖమర్, ఐ.ఏ.ఎస్. గారితో కలిసి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అనే మూడు స్తంభాలు బలంగా నిలవాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహిస్తూ, వారిని మంచి విలువలు, క్రమశిక్షణతో తీర్చిదిద్దాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో సాంకేతికతను విద్యాభివృద్ధికి ఉపయోగించాలి తప్ప దారి తప్పించే అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, షూస్, యూనిఫాంలు, అలాగే “డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం” ద్వారా పోషకాహారం అందిస్తోందని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దే నిజమైన గురువులు ఉపాధ్యాయులేనని, వారి సేవలను ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని రాష్ట్ర స్థాయిలో ఎమ్మిగనూరుకు మంచి గుర్తింపు తీసుకురావాలని ప్రోత్సహించారు. రాబోయే పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధమై అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి, అనంతరం పాఠశాలల్లోని మౌలిక



వసతులు, క్రీడా సౌకర్యాలు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం మరియు ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### పూడిచర్ల ,కేతవరం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం

### ముఖ్య అతిథులుగాఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 24 (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూడిచర్ల యందు నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన MEO జి. ఓంకార్ యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంకు హాజరు అయినా తల్లిదండ్రలకు మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్ ను పర్యవేక్షి0చటం జరిగింది. మరియు తల్లికివందనం, 10క్లాస్ విద్యార్థుల ప్రగతి, SMC సమావేశం ల, గురించి మరియు వీణవీ పర్యవేక్ష0చటం జరిగింది. ఈ సమావేశం కు హెచ్ఎం విజలక్ష్మి , ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. అలాగే శుక్రవారం రోజు జిల్లా




పరిషత్ ఉన్నత పాఠశాల కేతవరం యందు నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంకు హాజరు అయినా తల్లిదండ్రలకు మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్ ను పర్యవేక్షి చటం జరిగింది. మరియు తల్లికివందనం, 10 క్లాస్ విద్యార్థుల ప్రగతి, SMC సమావేశం ల, గురించి మరియు వీణవీ పర్యవేక్ష0చటం జరిగింది. ఈ సమావేశం కు గ్రామ పెద్దలు నాగేశ్వర్ రెడ్డి హెచ్ఎం స్వామిరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది.

# పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### : కమిషనర్ చల్లా ఓబులేసు -మెగా పేరెంట్‌టీచర్ సమావేశంలో పిలుపు

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అవసరం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**పిల్లల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, నైపుణ్యాల పెంపుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. ఓల్డ్ కంట్రోల్ రూం సమీపంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్‌టీచర్ సమావేశం (4.0)లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, రంగవల్లులు (ముగ్గులు) సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల చదువుతో పాటు వారి హాజరు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధిపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్‌టీచర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరై ఉపాధ్యాయులతో విద్యార్థుల విద్యా పురోగతిపై చర్చించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం. హుస్సేన్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ టి. భాను, వైస్ చైర్మన్ ఎస్. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు నగరపాలక సంస్థ పెద్దపీట

### త్వరలో ఈఎస్ఐ హెల్త్ కార్డుల పంపిణీ క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల పరిశీలనలో కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**
నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సుంకేసుల రోడ్డు, సంతోష్‌నగర్, వెంకటరమణ కాలనీ, బళ్ళారి చౌరస్తా, కృష్ణానగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఆయన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన పారిశుద్ధ్య కార్మికులకు త్వరలోనే ఈఎస్ఐ హెల్త్ కార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్డుల ద్వారా కార్మికులు ఈఎస్ఐ పరిధిలోని వైద్య సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం, సంక్షేమం కోసం నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందన్నారు.





కార్మికులకు అవసరమైన ఆయిల్, సబ్బులు, వస్త్రాలు, చెప్పులు, భద్రతా పరికరాలతో పాటు దాదాపు రూ. కోటి వ్యయంతో పనిముట్లు అందించినట్లు వెల్లడించారు. అనంతరం ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీ సమీపంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్‌ను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ రాంగోవింద్ రెడ్డి, ఇతర ఉద్యోగులు కలిసి అభినందించారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందిస్తున్నందుకు ఆయనను ప్రశంసించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జున, కుర్మయ్య, రవి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో పదవ తరగతి స్కూల్ టాపర్ కి బహుమతి తల్లికి అందజేత

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 24(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్కూల్ టాపర్ విద్యార్థికి, ఆవుల కొట్టం మునిస్వామి సహకారంతో రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ (RSP) ఆధ్వర్యంలో రూ.10,000 నగదు బహుమతి స్కూల్ టాపర్గానిలిచిన విద్యార్థితన తల్లికి ఈ బహుమతి అందజేయడం జరిగింది.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బయన్న ఆవుల ఆనంద్ (RSP) అయ్యస్వామి (UTUC) విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లి దండ్రులు హాజరై విద్యార్థిని/విద్యార్థిని అభినందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యనే ఆయుధంగా భావించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, సమాజాభివృద్ధికి తోడ్పడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా శ్రీ ఆవుల కొట్టం మునిస్వామి విద్యా ప్రోత్సాహక సహకారాన్ని =రా నాయకులు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అమృత రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల వ్యాప్తి పరిశోధనలో కర్నూలు జిల్లాకు ప్రథమ స్థానం

### జాతీయ స్థాయి ‘ఒకే ఆరోగ్యం’ శిక్షణ కార్యక్రమంలో కర్నూలు బృందానికి ఉత్తమ ప్రజెంటేషన్ అవార్డు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**
భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర ప్రతిస్పందన సన్నద్ధత పెంపు ఒకే ఆరోగ్య క్షేత్ర ఎపిడెమియాలజీ కార్యక్రమం శిక్షణలో కర్నూలు జిల్లా బృందం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి “ఉత్తమ వ్యాధి వ్యాప్తి పరిశోధన ప్రజెంటేషన్” అవార్డును అందుకుంది.
మానవ ఆరోగ్యం, పశు ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యం అనే మూడు ప్రధాన రంగాల సమన్వయంతో వ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, అంటువ్యాధుల నియంత్రణ కార్యక్రమం, సమగ్ర వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ శిక్షణ అమలు చేయబడింది.
ఏప్రిల్ 2026 నుంచి జూలై 23, 2026 వరకు విజయవాడలో ప్రతి నెల మూడు రోజుల చొప్పున నిర్వహించిన ఈ శిక్షణలో జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం నిపుణులు పాల్గొని ప్రత్యేక అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి జిల్లా పర్యవేక్షణ అధికారులు, జిల్లా వ్యాధి విశ్లేషకులు, పశు సంవర్ధక శాఖ మరియు ఆహార భద్రత శాఖ ప్రతినిధులు






పాల్గొన్నారు.
కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై. కామేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, జిల్లా వ్యాధి విశ్లేషకుడు జి. వేణుగోపాల్ యాదవ్ ఈ శిక్షణలో పాల్గొన్నారు.
శిక్షణ అనంతరం జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం అప్పగించిన అసైన్‌మెంట్‌లో భాగంగా జిల్లాలో ఇటీవల సంభవించిన ఒక వ్యాధి వ్యాప్తిపై సమగ్ర అధ్యయనం నిర్వహించి ప్రజెంటేషన్ సిద్ధం చేశారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్ సూచనలు, సలహాలతో రూపొందించిన ఈ నివేదికను తుది మూల్యాంకనానికి సమర్పించారు.
రాష్ట్రంలోని 15 జిల్లాల ‘ఒకే ఆరోగ్యం’ బృందాలు తమ తమ వ్యాధి వ్యాప్తి పరిశోధన నివేదికలను సమర్పించగా, కర్నూలు జిల్లా తరపున డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, జి. వేణుగోపాల్ యాదవ్, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణతో పాటు బృంద సభ్యులు ప్రజెంటేషన్ అందించారు.
తుది మూల్యాంకనంలో జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం అదనపు డైరెక్టర్ మరియు ఎపిడెమియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్తి బహల్, డైరెక్టర్ డాక్టర్ రాజన్ దాస్, భారత ప్రభుత్వ పశుసంవర్ధక కమిషనర్ డాక్టర్ నవీనా బి. మహేశ్వరప్ప, రాష్ట్ర వ్యాధి నియంత్రణ కార్యక్రమం అదనపు డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణేశ్వరి తదితర నిపుణులు కర్నూలు జిల్లా ప్రజెంటేషన్‌ను లి“ఉత్తమ వ్యాధి వ్యాప్తి పరిశోధన ప్రజెంటేషన్”లిగా ఎంపిక చేసి ప్రథమ స్థానాన్ని ప్రకటించారు.
ఈ సందర్భంగా విజేత బృంద సభ్యులకు జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం, న్యూఢిల్లీ మరియు భారత ప్రభుత్వ పశుసంవర్ధక, పాల ఉత్పత్తి శాఖల తరపున ప్రశంసా పత్రాలు, స్మారక చిహ్నాలు ప్రదానం చేశారు.
ఈ ఘన విజయంతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానాన్ని సాధించి, ప్రజారోగ్య రంగంలో తన ప్రతిభను మరోసారి నిరూపించుకుంటూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

# భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి

## - ముఖ్య అతిథులు,అధ్యాపకులు -ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఆత్మీయ కలయిక





**బండి ఆత్మకూరు, జూలై 24,( రిపబ్లిక్ న్యూస్):-**
విద్యార్థులు భవిష్యత్తు పునర్నిర్మించుకోవడం కోసం ప్రభుత్వాలు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకుంటూ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, సానా లక్ష్మణస్వామి, సానా నారాయణలు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (మెగా పేరెంట్స్ డే 4.0 ) తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ కలయిక కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం తీసుకువచ్చిన ఉపాధి నైపుణ్య శిక్షణ, డిజిటల్ టెక్నాలజీ ,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నీ పెంపొందించుకుంటూ అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. వాటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తల్లికి వందనం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్కులు అందిస్తుందన్నారు. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ జీవితాన్ని ఉన్నతంగా, ఉజ్వలంగా



తీర్చిదిద్దుకోవాలన్నారు. అలాగే తల్లిదండ్రులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రఘునాథరెడ్డి, డాక్టర్ నజీరుద్దీన్, మౌలాలి, శ్యామల, కిరణ్, సురేష్, ప్రసాద్, జయమ్మ, శివరామకృష్ణ, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రుల అవస్థలు**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పద్మావతమ్మ హాజరయ్యారు. అయితే అంతవరకు బాగానే ఉన్నప్పటికీ కార్యక్రమంలో సరైన వసతి సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో ఈకార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పూర్తిగా ఇబ్బంది పడ్డారు. కేవలం స్టేజి పైన మాత్రమే సేమియాన ఏర్పాటు చేశారు. డయాస్ కు ఎదురుగా తల్లిదండ్రులు, విద్యార్థులు కూర్చునే ప్రదేశంలో సేమియాన ఏర్పాటు చేయకపోవడంతో ఎండ వేడిమి తట్టుకోలేక విద్యార్థుల తల్లిదండ్రులు చెట్ల కింద కుర్చీలు వేసుకుని కూర్చున్నారు. అక్కడే కూర్చున్న విద్యార్థినీలు తలపై క్లాత్ కప్పుకుని కూర్చోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, ఒక పండగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడి అధికారులు అవేమీ పట్టించుకోకుండా కేవలం తూతూమంత్రంగా నిర్వహించడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు మండి పడుతున్నారు. కానీ ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం తహసిల్దార్ చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పకుండా క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలి.

### ఎల్ డి ఎం రవికుమార్.



**రైల్వే కోడూరు జూలై 24 రిపబ్లిక్ న్యూస్.**
వ్యవసాయ రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని తిరుపతి లీడ్ డిస్టిక్ మేనేజర్ గూడూరు రవికుమార్ తెలిపారు. రైల్వే కోడూరు లోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం జరిగిన జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశములో బ్యాంక్ అధికారులు, డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది, అగ్రికల్చర్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంకు అతిథులుగా డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డిపిఎం వనజాక్షి, ఆర్ శెట్టి డైరెక్టర్ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ జి గ్రూప్ సభ్యులకు మంజూరు చేసే రుణాలను అలసత్వం చేయరాదని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ఈ క్రాప్ నమోదు తోపాటు క్రాప్ ఇన్సూరెన్స్ చేయాలని తెలిపారు. పీఎం ఈజీపి లోన్లు, పిఎం ఎఫ్ఎంఈ యూనిట్ల స్థాపన కు సహకారం అందించాలని తెలిపారు. అరటి, బొప్పాయి,లెమన్, అరటి నార తీయడం వంటి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి సహకారం తో పాటు ప్రోత్సహించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలలో భాగంగా ఆసక్తి కలిగిన వారికి టైలరింగ్ నేర్పించడం జరుగుతుందని ఆర్ సెట్టి డైరెక్టర్ తెలిపారు.పీఎం సూర్య ఘర్ కొరకు లోన్లు మంజూరు చేయాలని బ్యాంక్ సిబ్బందికి తెలిపారు.ప్రతి బ్యాంకు నందు ఖాతాదారులకు, నూతన ఖాతా తెరిచే వారికి ఎన్ పి సి ఐ లింక్ చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏపీఎంలు వసుందర, మల్లికార్జున రాజు, వైడిపి ఎపియం రామచంద్ర,వెలుగు సిసిలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, నియోజకవర్గ పరిధిలోని బ్యాంకు సిబ్బంది, విడ్స్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ప్రతాప్, శ్రీహరి, మహేష్ పాల్గొన్నారు.

# మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌తో

## పాఠశాల-తల్లిదండ్రుల బంధం మరింత బలోపేతం

### విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**
విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సమన్వయం కీలకమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు. మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య దృఢమైన బంధం ఏర్పడి విద్యా ప్రగతిని సమర్థవంతంగా పర్యవేక్షించే అవకాశం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారు, ఏ విషయాల్లో మరింత శ్రద్ధ అవసరమో తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

లీప్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించిన కలెక్టర్, ఈ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, బోధించిన సిలబస్, మిగిలిన సిలబస్, విద్యార్థుల ప్రగతి నివేదికలు, పాఠశాల మౌలిక వసతుల వివరాలు తెలుసుకోవచ్చన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ సూచనలు, అభిప్రాయాలు, ఫిర్యాదులను కూడా యాప్ ద్వారా నమోదు చేయవచ్చని తెలిపారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య, మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం ప్రభుత్వం నాలుగు ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని, అవసరమైన పిల్లలకు కౌన్సెలింగ్, చికిత్స అందేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం 'నైపుణ్యం' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, దీనిలో నమోదు చేసుకుని ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. 2024 వార్షిక కార్యాచరణ ప్రణాళిక కింద 100 పాఠశాలల్లో 235 అభివృద్ధి పనులకు రూ.34 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. అదనపు తరగతి గదులు, డ్యూయల్ డెస్కులు, భవనాల పెయింటింగ్, మరుగుదొడ్లు, తాగునీటి కోసం ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు వంటి పనులు జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.

ఉపాధ్యాయుల కొరత నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, గత మెగా డీఎస్సీ ద్వారా జిల్లాకు 2 వేల మంది ఉపాధ్యాయులను కేటాయించగా, ప్రస్తుతం ఉన్న సుమారు 1,600 ఖాళీలను కూడా రాబోయే మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నిలుస్తున్నాయని, ప్రజల్లో



ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు.

అంతకుముందు ప్రధానోపాధ్యాయురాలు రోజా పాఠశాల పురోగతిని వివరించగా, జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ విద్య ప్రాధాన్యతపై మాట్లాడారు. అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రత్యేక మెనూ ప్రకారం భోజనం చేశారు. భోజనం అనంతరం లెమన్ స్పూన్, మ్యాజికల్ చైర్స్ వంటి పోటీలు నిర్వహించగా, విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి 'తల్లికి వందనం' కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం పరిశీలించిన ఈ ఆర్ ఓ శోభన్ బాబు.







**రైల్వే కోడూరు జూలై 24 రిపబ్లిక్ న్యూస్**
జూలై 24 శుక్రవారంతో ఎస్ ఐ ఆర్ ( సర్) కార్యక్రమంముగియడంతో ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఈ ఆర్ ఓ శోభన్ బాబు పరిశీలించారు, ఈ సందర్భంగాఈ ఆర్ వో మాట్లాడుతూ ప్రతి బూత్ లో ఎన్యూమరేషన్ ఫారంలో, ఏ ఎస్ డి డి లిస్టులో, ఆప్ సెంట్లు ,డెత్ లు, స్విఫ్ట్ లు, డబల్ ఎంట్రీ లు క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్లకు సంబంధించిన ఓట్లు వాళ్ల ప్రతి ఒక్క ఓటు నమోదు చేసుకోవాలని కోరారు, అంతేకాకుండా ఈఆర్ వో దృష్టికి తల్లెం భరత్ కుమార్ రెడ్డి మంగంపేటకు సంబంధించిన బూత్ లో ప్రతి ఓటరుకు తక్షణమే ఒక రిసీవ్డ్ కాపీ ఇవ్వవలసిందిగా రాయలసీమ వైఎస్ఆర్సిపి బూత్ కమిటీ కన్వీనర్ భరత్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు, ఎం ఆర్ ఐ మల్లికార్జునరెడ్డి, ఏపీఓ మల్లికార్జున రాజు మరియు శ్రీధర్ మరియు విఆర్ఓ భాస్కర్ బిఎల్వోలు ఓబులేసు, కిరణ్, విజయ్ మరియు బిఎల్ఎ లు చంటి, శ్రీను. నవీన్,వెంకటేష్,భార్గవి,అంగన్వాడి , వివోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ

**దేవనకొండ జులై 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలోని కప్పట్రాల్లా గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ పాఠశాల జిల్లేడు బుడుకల ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "పేరెంట్స్ మీటింగ్ 4.0" కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించడం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణ ఎంతో దోహదపడిందని





కొనియాడారు.

విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు భారంగా మారకుండా "తల్లికి వందనం" వంటి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా విధానాలపై ప్రత్యేక శిక్షణ అందించి, సింగపూర్ వంటి దేశాలకు పంపించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్న ఆమె, ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం



చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

అనంతరం కప్పట్రాల్లా బొజ్జమ్మ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలు ఏవైనా ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిందెడు నీటితో కంది పంటను కాపాడే ప్రయత్నం.



**దేవనకొండ జులై 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
మండల కేంద్రానికి చెందిన బోయ హరీష్ వర్షాభావంతో ఎండిపోతున్న కంది పంటను కాపాడుకునేందుకు బిందెతో నీటిని మోసుకొచ్చి మొక్కలకు పోస్తున్న దృశ్యం ఇది. మూడు ఎకరాల్లో సాగు చేసిన కంది పంటకు 40 రోజులైనా సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు, కనీసం పంటను బతికించేందుకు చేతితో నీరు పోస్తూ అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాభావంతో నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# సిజెపి ఆందోళను ఆసరగా దుష్ప్రచారాలు

### ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఇలాంటివే ప్రచారం

### 480కి పైగా సోషల్ మీడియా ఖాతాలు గుర్తించిన పోలీసులు

**న్యూఢిల్లీ,జూలై 24 :**
:ప్రస్తుత సీజేపీ ఆందోళనల నేపథ్యంలో పాకిస్థాన్‌కు చెందిన 480కి పైగా సోషల్ మీడియా ఖాతాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. ఈ ఖాతాల ద్వారా వదంతులు, నకిలీ పోస్టులు, ఎడిట్ చేసిన వీడియోలను వ్యాప్తి చేసి విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఈ ఖాతాలను గుర్తించి బ్లాక్ చేసే పక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. తాజాగా గుర్తించిన ఈ ఖాతాల ద్వారా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో కూడా తప్పుడు సమాచారం ప్రచారమైందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా, అధికారిక వర్గాల ద్వారా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఆందోళనలు ప్రారంభమైనప్పటి నుంచి సోషల్ మీడియాలో వైరల్ అయిన కనీసం 18 తప్పుడు ప్రచారాలను ఇప్పటికే ఖండించామని తెలిపారు. నిరసనకారులపై పోలీసులు దాడి చేశారని, ఓ బాలిక మరణించిందని, కొందరు నాయకులను అదుపులోకి తీసుకున్నారని, గోళీలు లేదా మేకులు అమర్చిన లాఠీలు వాడారని వచ్చిన ప్రచారాలు వాస్తవం కాదని పోలీసులు స్పష్టం చేశారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.

**ఢిల్లీలో పార్లమెంటు మార్చు నిర్వహించిన విద్యార్థి,యువకులపై లాఠీఛార్జ్ అప్రజాస్వామికం.**

**నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.**

**ఎన్ టి ఎ సంస్థను రద్దు చేయాలి.**

**నీట్ పరీక్ష లీకేజీ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్**



**దేవనకొండ జూలై 24 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఢిల్లీలో పార్లమెంటు మార్చ్ నిర్వహించిన విద్యార్థి,యువజనులపై లాఠీఛార్జ్ చేయడం అప్రజాస్వామికం నిదర్శమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో విద్యా సంస్థల బంద్ నిర్వహించి, అనంతరం బస్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శులు శ్రీనివాసులు,భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్.శరత్ కుమార్ మాట్లాడుతూ, నీట్ (చీజుజు) పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష లీకేజీ అంశంపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన విద్యార్థులపై, యువజనులపై పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ, విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వినిపించుకునే బదులు వారిపై పోలీస్ భద్రత బలగాలతో బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు వందల సంఖ్యలో పేపర్ లీకేజీలు జరిగాయని, ఒక్కో ప్రశ్న పత్రాన్ని లక్షలాది రూపాయలకు అమ్ముకొని,జరిగినవన్నీ కూడా బిజెపి నేతల అన్నదండలతోనే జరిగాయని ఆరోపించారు. లక్షలాది మంది విద్యార్థులు కోచింగ్ లకు వేలాది రూపాయలు నెలల తరబడి సన్నద్ధమై ఉంటే, డాక్టర్లు కావాలనే కలను ఆదిలోనే అంతం చేశారని అన్నారు. గతంలో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలను తీవ్రంగా విమర్శించిన ధర్మేంద్ర ప్రధాన్, నేడు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ విద్యార్థుల ఆందోళనలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు న్యాయం జరిగే వరకు, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు



తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అంతేకాకుండా నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా చనిపోయిన 22 మంది విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపకపోతే నేటి బంద్‌తోనే తమ ఉద్యమం ముగిసిపోదని, మా న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించే వరకు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మధు,నాయకులు రెహమాన్, విజయ్, మహేంద్ర,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు నరేంద్ర,సహాయ కార్యదర్శి రంగస్వామి, నాయకులు రాజు,శివ,రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు రవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంగంపేటలో మెగా పేరెంట్స్ డే

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.**



**రైల్వే కోడూరు జూలై 24 రిపబ్లిక్ న్యూస్.**







ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సమావేశం జడ్పీ హైస్కూల్ నిర్వాహకులు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లా చలపతి, అనుమలగుండం చంద్ర మోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తద్వారా మంచి భవిష్యత్తును పొందగలరని విద్యార్థులకు సూచించారు దివంగత నేత మాజీ ఎంపీ గునిపాటి రామయ్య కుమారుడు గునిపాటి కిరణ్ కుమార్ అలాగే గళ్లా సురేష్ కొటారు వెంకటరమణలు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు, తెలియజేశారు, విద్యార్థులు మంచి క్రమశిక్షణ నడవడిక తో చదువుకోవాలని ఆ క్రమశిక్షణ మీకు ఉన్నత శిఖరాలను అందిస్తుందని తెలియజేశారు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రతి విద్యార్థితో స్నేహభావంతో మెలగాలని సూచించారు, తల్లిదండ్రులు విద్యార్థులకు చదువుకోవడానికి మంచి వాతావరణం కల్పించాలన్నారు మంచి అలవాట్లు నేర్పించాలని అవి వారి భవిష్యత్తు మంచి మార్గంగా నిలుస్తుందన్నారు,అలాగే, 202526 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మంగంపేట జడ్పీ హైస్కూల్లో ప్రథమ స్థానం సాధించిన కె. కీర్తికి రూ.15,000లను మాజీ ఎంపీ గునిపాటి రామయ్య కుమారుడు గునిపాటి కిరణ్ కుమార్ అందజేశారు.ద్వితీయ స్థానం సాధించిన టి. రూపకు తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లా చలపతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనుమలగుండం చంద్ర మోహన్ కుమార్తె డాక్టర్ లక్ష్మి ప్రియ వేల రూపాయలు బహుమతిగా అందజేశారు.తృతీయ స్థానం సాధించిన కె. మహాలక్ష్మికి రూ.5,000లను కొటారు వెంకటరమణ అందజేసి వారికి అభినందనలు తెలియజేశారు, అలాగే మండల కేంద్రం ఓబులవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓబులవారిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ తెలుగుదేశం నాయకుడు వాసుదేవ రెడ్డి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సమాజంలో పాల్గొన్న వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు అలాగే చిన్నఓరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగినేని రమేష్ నాయుడు చేతుల మీదుగా నగదు బహుమతి అందజేయడం జరిగినది

# చిన్ననాటి స్నేహితులు పాఠశాల అభివృద్ధికి చేయూత

**ఫర్నిచర్ అందజేసిన డిస్కవర్ అనంతపురం, ఏజీఎస్ ఫౌండేషన్**





**అనంతపురం/నార్పల, జూలై 24,( రిపబ్లిక్ న్యూస్):** సమాజంలో ప్రతి పౌరుడు ప్రభుత్వ విద్యాభివృద్ధికి తనవంతు బాధ్యతను నిర్వర్తించాలనే సందేశాన్ని చాటుతూ చిన్ననాటి స్నేహితులు టి. ఎన్. కిషోర్ , డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకుడు ఏ. జి. అనిల్ కుమార్ కలిసి ఎంజేపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్, నార్పలలో చదువుతున్న 120 మంది విద్యార్థినులకు తరగతి గది ఫర్నిచర్‌ను అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్‌టీచర్స్ సమావేశం సందర్భంగా ఏ. జి. అనిల్ కుమార్, ఏజీఎస్ ఫౌండేషన్ ప్రతినిధి ఏ. జి. ప్రమీలమ్మ ఈ ఫర్నిచర్‌ను పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఇప్పటివరకు నేలపై కూర్చొని చదువుకుంటున్న విద్యార్థినులు ఇకపై డెస్కులు, బెంచీలపై సౌకర్యవంతంగా విద్యాభ్యాసం కొనసాగించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా విద్యార్థినులు కొత్త ఫర్నిచర్‌ను చూసి ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ. జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ప్రతి అవసరాన్ని ప్రభుత్వం ఒక్కటే తీర్చడం సాధ్యం కాదు. మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు సహకరించాలి. ముఖ్యంగా బాలికల విద్యకు చేయూత అందించడం దేశ భవిష్యత్తును బలోపేతం చేసే అత్యంత గొప్ప సేవ అని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా డిస్కవర్ అనంతపురం ఏజీఎస్ ఫౌండేషన్ ఈ పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కాలంలో పాఠశాలకు గ్రంథాలయం అభివృద్ధి, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, పాఠశాల ఫర్నిచర్, ల్యాప్‌టాప్‌ల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. అంతేకాకుండా, పాఠశాలను "పక్షుల నిలయం"గా తీర్చిదిద్దే లక్ష్యంతో వందలాది కృత్రిమ గూళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రస్తుతం పాఠశాల ప్రాంగణంలో 400కు పైగా పిచ్చుకలు జన్మించి ప్రకృతివిద్య సమన్వయానికి ఈ పాఠశాల ఒక ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలిపారు. ప్రతి చిన్నారి, ముఖ్యంగా ప్రతి బాలికకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థినులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు టి. ఎన్. కిషోర్, డిస్కవర్ అనంతపురం, ఏజీఎస్ ఫౌండేషన్ చేసిన సేవలను అభినందిస్తూ, సమాజంలో స్నేహం, సేవాభావం, సామాజిక బాధ్యత కలిసివస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా గొప్ప మార్పులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

# శ్రీ కామేశ్వరీ దేవికి ఆషాఢ మాసం చీర, సారే







**మహానంది, జూలై 24, (రిపబ్లిక్ న్యూస్)** ఆషాఢ మాసం పురస్కరించుకుని మహానంది ఆలయంలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి మహానంది లోని దేవస్థానం కాలనీ, ఈశ్వర్ నగర్ కాలనీ లతో పాటు స్థానిక ఆర్య వైశ్య సంఘం మహిళలు చీర సారే సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి చీర, సారే, స్వామి వారికి పట్టు వస్త్రాలు అందించి పూజలు చేశారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాం

**మంత్రి నారా లోకేష్ మార్క్.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఆహ్లాదకర వాతావరణంలో మెగా పీటీఎం కార్యక్రమం**

**రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించాం**





**అనంతపురం/ రాప్తాడు, జూలై 24,(రిపబ్లిక్ న్యూస్):** ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా మెరుగైన సౌకర్యాలు, మంచి మార్కులతో రాణిస్తున్న విద్యార్థులు కనిపిస్తున్నారని.. ఇది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్క్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులోని జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆత్మకూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ఆమె ర్యాలీగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు స్వాగతం సుస్వాగతం గీతాలాపనతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సెల్ఫీ ఫ్రేమ్ లో సెల్ఫీలు తీసుకున్నారు.

**పాటిబండ్ల ప్రభాకర్ 1లక్ష రూపాయలు పాఠశాలకు విరాళం**

విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసుకున్నారా.. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎలా పని చేస్తున్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. అందంగా ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎన్.ఆర్.ఐ పాటిబండ్ల ప్రభాకర్ 1లక్ష రూపాయలు పాఠశాలకు విరాళం అందించారు. పి.సిద్ధారాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు ఆత్మకూరు స్కూల్ లో 1977 - 1978సం లో చదివగా.. గత డిసెంబర్ లో గుండెపోటుతో మరణించారు. అయన కుమారులు గుంటూరు మంజునాథ్, పవన్ కళ్యాణ్ లు 50వేల రూపాయలు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా విరాళం అందించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా తన మరిది రామాంజనేయులు పేరుపై 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

**జగన్ రెడ్డి పుస్తకాల పై కూడా తన ఫోటోలు ముద్రించాడు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ 1950సంవత్సరంలో ఇక్కడ ఒక పూరి గుడిసెలో పాఠశాల ప్రారంభమైందన్నారు. ఇసుకలో అక్షరాలు రాసి చదువు నేర్చుకున్నారన్నారు. అక్కడి నుంచి ముగ్గురు దాతలు ముందుకొచ్చి 4.50 ఎకరాల స్థలాన్ని అందించగా.. గ్రామస్థుల శ్రమ దానంతో పాఠశాల ఏర్పడిందన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు వివిధ స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదుకోవాలని చూశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. గతంలో జగన్ రెడ్డి పుస్తకాలు, పిల్లలకు ఇచ్చే వాటిపై కూడా తన ఫోటోలు వేసుకున్నారన్నారు.

**67లక్షల 47వేల పైగా విద్యార్థులకు 10వేల 121 కోట్లు**

పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని.. మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలతో విద్యా కానుక కిట్లు అందజేశారన్నారు. గతంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొదటి ఏడాది కన్నా ఎక్కువగా 67లక్షల 47వేల 190మంది విద్యార్థులకు 10వేల 121 కోట్లు తల్లికి వందనం అందజేశారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోనే 39వేల749 మందికి రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. ఆత్మకూరులో మల్లికార్జున అనే వ్యక్తి ఇంట్లోనే ముగ్గురు పిల్లలకు 39వేలు అందగా.. పి.కొత్తపల్లి ముత్యాలప్ప ఇంట్లో ఐదు మంది పిల్లలు ఉండగా 65వేలు అందించారన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని.. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

# మహానందిలో మూడు రోజుల పాటు శాకంబరీ ఉత్సవం



**మహానంది, జూలై 24, (రిపబ్లిక్ న్యూస్)** ఆషాడ మాసం పురస్కరించుకొని మహానంది క్షేత్రంలో ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు తొలిసారిగా మూడు రోజుల పాటు శాకంబరీ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి, వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు రోజుకు ఒక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని అన్నారు. మహానంది, బుక్కాపురం, కర్నూలు ప్రాంతాలకు చెందిన దాతల సహకారంతో మూడు రోజుల పాటు శాకంబరీ ఉత్సవం ఉంటుందన్నారు.

# ఏసీబీ వలకు చిక్కిన ఎండోమెంట్ అధికారి



**అనంతపురం క్రైమ్, జూలై 24,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టు పడ్డారు. శింగనమల నియోజకవర్గంలోని చెర్లోపల్లి లో ఓ దేవాలయానికి నిధుల విడుదలకు మల్లికార్జున ప్రసాద్ రూ.25 వేల లంచం డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం పుట్లూరు మండలం చెర్లోకొత్తపల్లి గ్రామంలోని దేవాలయానికి సంబంధించిన నిధులను మంజూరు చేయడానికి మల్లికార్జున ప్రసాద్ ఫిర్యాదుదారుని నుంచి రూ.25 వేల లంచం డిమాండ్ చేశారు. లంచం ఇచ్చేందుకు ఇష్టం లేని వెంకట్రామిరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు పక్కా ప్రణాళిక ప్రకారం లంచం తీసుకుంటుండగా మల్లికార్జున ప్రసాద్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం లంచం నగదును స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో దేవాదాయశాఖలో ఉన్నతాధికారి లంచం తీసుకుంటూ పట్టుబడటం

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు

# తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల భాగస్వామ్యం కీలకం

**డిగ్రీ పూర్తయ్యే వరకు ప్రతి ఆడపిల్లను చదివించడం తల్లిదండ్రుల బాధ్యత**

**విద్యపై పెట్టుబడే పిల్లలకు నిజమైన ఆస్తి**

**మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌తో పాఠశాల-తల్లిదండ్రుల అనుబంధం మరింత బలోపేతం**

**స్పష్టమైన లక్ష్యం, కష్టపడే తత్వమే విజయానికి మార్గం**

**వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్టీ-చర్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో భాగంగా శు క్రవారం నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ బాలికల పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వార్షిక ప్రగతి నివేదికను సభకు వివరించారు. విద్యార్థులు తమ తల్లుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమన్నారు. విద్యార్థుల క్రమబద్ధమైన హాజరు, చదువుపై ఆసక్తి పెంపు, మధ్యలో చదువు మానివేసే పరిస్థితులను నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు నిర్దిష్ట వ్యవధిలో విద్యార్థుల ఇళ్లను సందర్శించి తల్లిదండ్రులతో సమావేశమై విద్యా పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ నుంచి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, వృత్తి విద్యా కోర్సుల వరకు ప్రతి విద్యార్థి విద్యా ప్రస్థానాన్ని పాఠశాల స్థాయి నుంచే ట్రాక్ చేసే విధంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో కెరీర్ గైడెన్స్‌కు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. సమాజంలో బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి బాలికను కనీసం డిగ్రీ పూర్తయ్యే వరకు చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆడపిల్లల కోసం బంగారం కూడబెట్టడం కంటే విద్యపై పెట్టుబడి పెట్టడం ఉత్తమమని, విద్యే వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి జిల్లా పరిషత్ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, కృషి, పట్టుదలతోనే జిల్లా కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని విద్యార్థులతో పంచుకున్నారు. గ్రామీణ నేపథ్యం, తెలుగు మాధ్యమం, తక్కువ మార్కులు విజయానికి అడ్డంకులు కావని, స్పష్టమైన లక్ష్యం, కష్టపడి పనిచేసే తత్వం ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు మార్కుల కోసం మాత్రమే కాకుండా సబ్జెక్టుపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, నిరంతర సాధన ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, "నేను చేయగలను" అనే సానుకూల దృక్పథం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు. శానిటరీ నాప్‌కిన్ల వినియోగం, టాయిలెట్ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.



పాఠశాలలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆస్తులను ప్రతి ఒక్కరూ సొంత ఆస్తిగా భావించి సంరక్షించాలని కోరారు. పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, మొక్కల పెంపకం, వర్షపు నీటి సంరక్షణ వంటి అంశాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు వ్యక్తం చేసిన సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. పీఎం శ్రీ పథకం కింద నిర్మించిన మరుగుదొడ్లను త్వరలోనే వినియోగంలోకి తీసుకురావాలని, పాఠశాల ప్రహరీ గోడ బలోపేతానికి చర్యలు చేపట్టాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ అనుసంధానం 15 రోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి తిరిగి విద్యాబాట పట్టించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా పురోగతి, సహపాఠ్య కార్యకలాపాలపై తల్లిదండ్రులకు నిరంతరం సమాచారం అందిస్తూ పాఠశాల-తల్లిదండ్రుల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. "మన బడిమన భవిష్యత్తు", డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు, అటల్ ల్యాబ్స్ వంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణగ్రామంలో అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీ

**ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు పనిచేయాలి**

**ఎంపీపీ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**









**నంద్యాల బ్యూరో, జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** గడివేముల మండలంలోని బూజనూరు స్వర్ణగ్రామాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పచ్చదనం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజా సేవల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, పనుల్లో నాణ్యతతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్వర్ణగ్రామం ద్వారా ప్రభుత్వ శాఖల సేవలు ప్రజలకు సకాలంలో అందుతున్నాయా, రెవెన్యూ సంబంధిత సమస్యలు, వీఆర్వో, గ్రామ కార్యదర్శి తదితర అధికారులు అందుబాటులో ఉంటున్నారా, వారి పనితీరు, ప్రజల పట్ల వ్యవహారశైలి ఎలా ఉందనే అంశాలపై ప్రజల అభిప్రాయాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఎంపీపీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

అనంతరం బూజనూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, అభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 4.0 ఏర్పాట్లు, తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన తదితర వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సీఎం ఏర్పాటు చెసిన ఏ ఐ 360 కెమెరాల సాంకేతిక పరిజ్ఞానంతో మిస్సింగ్ యువతి గుర్తింపు,

**తల్లిదండ్రులకు అప్పగించిన బ్రాహ్మణకొట్కూరు పోలీసులు**

**బ్రాహ్మణకొట్కూర్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, జూలై 24, (రిపబ్లిక్ న్యూస్);** బ్రాహ్మణకొట్కూరు పోలీస్ పరిధి లో ఏడాదిన్నర క్రితం అదృశ్యమైన శాతనకోట గ్రామానికి చెందిన యువతిని బ్రాహ్మణకొట్కూరు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి నేడు ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నం. 39/25 (మహిళ మిస్సింగ్ కేసు) దర్యాప్తును నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ IPS గారి ఆదేశాలమేరకు ఆత్మకూరు డీఎస్పీ మార్గదర్శకత్వంలో, నందికొట్కూరు రూరల్ సీఐ పర్యవేక్షణలో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ దర్యాప్తు చేపట్టారు. లిదర్యాప్తులో భాగంగా ఆర్టీజీ సీసీటీవీ 360 అనేది ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసిన సమగ్ర సీసీటీవీ పర్యవేక్షణ మరియు నిర్వహణ వ్యవస్థ, ఇతర సాంకేతిక ఆధారాలను వినియోగించి యువతి ఆచూకీని గుర్తించారు. అనంతరం యువతిని సురక్షితంగా తీసుకువచ్చి అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి బ్రాహ్మణకొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ మణికంఠ ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా కేసును ఛేదించి, యువతిని క్షేమంగా అప్పగించిన పోలీసు అధికారుల సేవలను కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు మిస్సింగ్ కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని, మిస్సింగ్ కేసును చేదించిన బ్రాహ్మణకోట్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ మణికంఠను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆరోగ్య శాఖ భవనాల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలి

**స్థల సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి**

**నాణ్యతతో పనులు పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 24 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల కింద చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ తదితర ఆరోగ్య భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆరోగ్య శాఖ భవనాల నిర్మాణాల పురోగతి, నిధుల వినియోగం, స్థల సమస్యలు, పెండింగ్ పనులు, బిల్లుల చెల్లింపులు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 15వ ఆర్థిక సంఘం, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకాల కింద మొత్తం 147 ఆరోగ్య భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నట్లు డియంహెచ్ఓ కలెక్టర్ కు నివేదించారు. వీటిలో 15వ ఆర్థిక సంఘం కింద 69, ఎన్‌హెచ్ఎం కింద 27, పీఎం-ఏబీహెచ్ఐఎం కింద 51 భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణంలో ఉన్న ప్రతి పనిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సూచించారు. స్థల సమస్యలు, టెండర్ జాప్యం, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన పనులను వెంటనే పరిష్కరించి నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల వివాదాలు, సింగిల్ టెండర్ల కారణంగా ఆలస్యం జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైతే రీ-టెండర్లు నిర్వహించి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా ముత్యాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన 69 భవనాల్లో 46 భవనాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా, మిగిలిన 23 భవనాలు స్థల సమస్యల కారణంగా ప్రారంభం కాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత మండలాల అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించి నివేదిక సమర్పించాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌హెచ్ఎం కింద చేపడుతున్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం-ఏబీహెచ్ఐఎం కింద చేపడుతున్న పనులను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నిర్మిస్తున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలు, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే పూర్తయిన భవనాలను ఖాళీగా ఉంచకుండా వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించి సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని భూపనపాడు, దీబగుంట్ల, సున్నిపెంట, ముత్యాలపాడు, అంకిరెడ్డిపల్లి ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల పరిధిలో నిర్మిస్తున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణం పూర్తయిన 11 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లను ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అన్ని నిర్మాణ పనులపై వారం రోజుల్లో ప్రగతి నివేదిక సమర్పించాలని, ప్రతి పనిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటరమణ, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల రోడ్డు భద్రత సూచనలు



**నంద్యాల క్రైం, జూలై 24, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడం, ప్రజల ప్రాణ భద్రతను కాపాడడం లక్ష్యంగా నంద్యాల ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం ఆటో డ్రైవర్లకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఆటోల్లో అనుమతించిన దానికంటే ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించరాదని, రోడ్డు మధ్యలో ప్రయాణికులను ఎక్కించడం లేదా దించడం చేయకుండా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఆపాలని సూచించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించకుండా, జంక్షన్లు, పాఠశాలలు, ఆసుపత్రులు మరియు రద్దీ ప్రాంతాల్లో నెమ్మదిగా, అప్రమత్తంగా వాహనం నడపాలని కోరారు. అలాగే ప్రతి ఆటో డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే లిలిడ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, కాలుష్య నియంత్రణ, ధృవపత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆటో బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్ తదితర వాటిని తరచూ తనిఖీ చేసి మంచి స్థితిలో ఉంచాలని తెలిపారు. నిర్ణయించిన ఆటో స్టాండ్‌లలో మాత్రమే ఆటోలను నిలపాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, అధిక చార్జీలు వసూలు చేయరాదని సూచించారు. అంబులెన్స్, ఫైర్ సర్వీస్, పోలీస్ వాహనాలకు వెంటనే దారి ఇవ్వాలని, వర్షాకాలం మరియు రాత్రి సమయంలో మరింత అప్రమత్తంగా వాహనం నడపాలని కోరారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించి, బాధితులకు సాధ్యమైనంత సహాయం చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు, ఇతర చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

## మైతపూర్ గానే గుట్ట పై వున్న

# దుర్గమ్మ కు ఆషాఢం మాస బోనలు







**రాయికల్ మండలం జులై24( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ మహితాపూర్ గ్రామ పరిధిలోని గన్నే.గుట్ట పైన వెలిసిన మరో విజయవాడ లో కొలువు కనక దుర్గమ్మ లాగా కరుణా కటాక్షము లు ఇచ్చే కనక దుర్గమ్మ కి ఆషాఢం మాస సందర్భంగా మహితాపూర్ గ్రామనికి చెందిన దుర్గ మాత భక్తులు నెమిళ్ల లత,కొల్ల విజయ, కొల్ల కవిత, కొల్ల రజిత, రాగుల మాధవి, రాగుల మౌనిక, పెద్దిరెడ్డి హరిత, శివనితి సునీత లు కలిసి గ్రామంలో బోనం ఎత్తుకొని గన్నే గుట్ట పైన ఉన్న కనక దుర్గమ్మ కి ఈ రోజు ఆషాఢ శుక్రవారం సందర్భంగా బోనలు సమర్పించారు. ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరూ కూడా అమ్మవారికి ఆషాఢం మాసంలో బోనలు సమర్పించిన యెడల గ్రామంలో ఉన్న అందరికీ మంచి జరగాలని పిల్లాలు పెద్దలు ముసలి పశువులు మేకల గొర్రెలు వ్యవసాయ దారులకు పాడిపంట లు యాదవులకు వారి మేకలు గొర్రెలు అభివృద్ధి చెందాలని ఇతర కూలీలు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మరియు బీడి కార్మికుల పట్ల గ్రామంలో కొలువు దిరిన కనక దుర్గమ్మ వారి అనుగ్రహం ఏళ్ల వేళ ఆశీస్సులు కనికరించు వారందరినీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతూ ఈ రోజు బోనం సమర్పించారు. దసరా పండుగ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనక దుర్గమ్మ అవతారం ఎత్తి అమ్మవారి దర్శనం ఇచ్చి అక్కడ ఉన్న భక్తులు అధిక సంఖ్యలో ఉత్సాహాన్ని నింపిన చిన్న కనక దుర్గమ్మ మరో మారు వేషం అవతారం ఎత్తిన రాగుల హితశ్రీ పాల్గొన్నారు.

గ్రామంలో ఉన్న దుర్గా మాత ఆలయంలో ప్రతి శుక్రవారం చాలా మంది అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నా భక్తుల సౌకర్యార్థం వంటశాల గదులు మరియు భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని. మరియు ముఖ్యంగా వాసురూమ్ టాయిలెట్ రూమ్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి రఘుపతి రెడ్డి. కొల్ల కృష్ణ రెడ్డి అనుమల్ల సత్యనారాయణ .రాగుల హరీష్ కుంట భూమేష్ లంక దాసరి తిరుపతి. ఆలయ పూజారి క్యాసునూరి మటం జగదీశ్. విశాల్. భక్తులు పాల్గొన్నారు.

# బ్రిడ్జికి నిధులు మంజూరు చేయాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వినతి**

**రాయికల్ మండలం జూలై,24( రిపబ్లిక్ న్యూస్)**



హైదరాబాద్ లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి నుండి జగన్నాథ్ పూర్ వరకు రహదారిపై హైలెవల్ బ్రిడ్జి కి నిధులు మంజూరు చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాద్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బ్రిడ్జిని గతంలో శాంక్షన్ అయ్యిందని కానీ ఇంతవరకు నిధులు కానీ టెండర్ కానీ జరగలేదు తప్పనిసరిగా పూర్తి గిరిజన గ్రామం రవాణా సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని గతంలో బోర్నపల్లి గ్రామపంచాయతీగా ఉండేను తర్వాత జగన్నాథ్పూర్ గ్రామముగా ఏర్పడి అక్కడే గ్రామపంచాయతీ కలదు అని తెలిపారుజగన్నాథ్ పూర్ గ్రామం గోదావరి నది, దట్టమైన అడవిలో నెలకొని ఉందని ఈ గ్రామం నూటికి నూరు శాతం గిరిజన గ్రామం అని ఇది పెద్దావగు నది ద్వారా మండలం నుండి వేరు చేయబడింది. ఈ గ్రామ ప్రజలు తమ ప్రతి అవసరం కోసం మండల కేంద్రమైన రాయికల్ కు చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉంటుంది.వారికి మండల ప్రధాన కార్యాలయానికి చేరుకునే సౌకర్యాన్ని కల్పించే ఉద్దేశ్యంతో, బోర్నపల్లి (గ్రామం) నుండి జగన్నాథపుర్ గ్రామం వెళ్లే రహదారిపై రూ. 16.20 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెనను ప్రతిపాదించడం జరిగింది. ఈ వంతెన గ్రామస్థులకు బోర్నపల్లి మీదుగా రాయికల్ మండల ప్రధాన కార్యాలయానికి నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది, ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని జగన్నాథపూర్ గ్రామ గిరిజన ప్రజలకు కలిగే ఇబ్బందులను నివారించడానికి, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు ఉన్న రహదారిపై సుమారు రూ.16.20 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెన మంజూరు కోసం ఈ విషయాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి వంతెన మంజూరు కి కృషి చేయాలని వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.

## జోగిపేటలో కేటీఆర్ 50 వ పుట్టిన రోజుఘనంగా



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి జులై 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి ఆదేశం మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం బి ఆర్ ఎస్ నాయకులు చాపల వెంకటేశం గార్ల అధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలో వారు మాట్లాడుతూ కేటీఆర్ గారు బంగారు తెలంగాణ సాధనకు తెలంగాణ అభివృద్ధి కృషి కొరకు భగవంతుడు అయనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రార్తిస్తున్నాము అన్నారు కేటీర్ వెంటే తెలంగాణ సమాజం వుంది వచ్చేది శ్రీ కెసిఆర్ గారి సారథ్యంలో ని బి ఆర్ ఎస్ ప్రభుత్వమే ప్రజలకు మరెన్నో మెరుగైన సేవలు అందించే శక్తి సామర్థ్యం గల నాయకుడు కేటీర్ గారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బిర్ల శంకర్, పుర్ర సంతోష్, ఆకుల శంకర్, యం డి గొరే, పోలీస్ శంకర్ రావు, పరిపూర్ణం, రఫిక్, నారాయణ, ముస్లపుర్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రాక్షస పాలన అంతంకావాలి

**కేటీఆర్ 50వ పుట్టినరోజు సందర్భంగా -మున్సిపల్ చైర్ పర్సన్ చైర్మన్ కట్కామ్ రవీందర్**







**రాయికల్ మండలం జూలై,24( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణా రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీర్ ) 50 వ జన్మదినం శుభ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్. యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బర్కశ మల్లేశం,రాయికల్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యరిత్య చికిత్స పొందుతున్న పేషేంట్లకు పండ్ల పంపీణి చేయడం జరిగింది

ఈ సందర్భంగా చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందని అందుకే మన కేటీఆర్ ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్,ఆంజనేయ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, నాయకులు గోపి రాజారెడ్డి ,కొయ్యాడి మహిపాల్ రెడ్డి, దుగ్యాల రాజేశ్వరరావు,బత్తిని భూమయ్య, నాగరాజు, భూమగౌడ్,గడ్డం గంగారెడ్డి,శ్రీరాముల సత్యనారాయణ, మారంపెల్లి సాయికుమార్, కన్నక మహేందర్, మంద రమేష్,రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళి, విష్ణు, డాక్టర్ రఘునాథ్, భూక్య లక్ష్మీ, సంతోష్ రావు,కోలరాజు, రాజేశ్వర్ రావు, అనుమల్ల సత్యం, గంగమల్లయ్య, లక్ష్మణ్, చిన్నా,రాజేందర్ రెడ్డి,శ్రీకాంత్,సత్యంగౌడ్, రవి గౌడ్, శ్రీను నాయక్, తిరుపతి, బిక్షపతి, అశోక్,రాంచంద్రం, వినోద్, మహేష్, అజ్జు, మహేందర్ యాదవ్, కోల రవి, నర్సయ్య, తిరుపతి రెడ్డి, కోక్కుల రంజిత్, శ్రీధర్, ఇంద్రాల లక్ష్మణ్, రాజేంధర్, తిరుపతి, సత్యనారాయణ, నవీన్ మరియు భారీ సంఖ్యలో బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కొండాపూర్ నుండి మైతాపూర్ కు సిసి రోడ్

**"మురిసిపోతున్న గ్రామ సర్పంచ్ దేవుని రవి"**

**రాయికల్ మండలం జూలై,24( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండపూర్ గ్రామస్థుల, సర్పంచ్ చిరకాల కల నెరవేరింది చెర్ల కొండాపూర్ నుండి మైత పూర్ వెళ్లే రహదారివర్షకాలం లో బూరుధామయమై నడవలేని పరిస్థితి ఉండేది గత ఏడాది ఈ రోడ్ విషయమై సర్పంచ్ దేవుని రవి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు జగిత్యాల ఏం ఎల్ ఏ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన సంజయ్ కుమార్ సి సి రోడ్ కు నిధులు మంజురు చేసి పెద్ద ఎత్తున శంకుస్థాపన చేసారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవుని రవి మాట్లాడుతూ చర్ల కొండపూర్ బస్టాండ్ నుండి ఇటిక్యాల కమాన్ వరకు మల్లొకసారి డాంబర్ రోడ్ వేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని త్వరలో దాన్ని కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యే సంజయ్కుమార్ ను కోరారు ఇలా ఉండగా నా ఆయంలో చర్ల కొండాపూర్ నుండి మైతపూర్ వరకు రోడ్డు కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను గతంలో మట్టి రోడ్డును తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే షికారి విశ్వనాథం చేయించారని ఇప్పుడు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేయించడం అదృష్టంగా భావిస్తున్నాను అని మురిసిపోతున్న దేవుని రవి విషయంలో గ్రామస్తులు తొందరగా రోడ్డు చేయించాడని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు దేవుని రవికి శుభాకాంక్షలు తెలిపారు

# యువత డ్రగ్స్ కి బానిస కావద్దు : సిఐ నవీన్ యాదవ్





**డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతాయి**

**-ఎడిటర్ జెరిపోతుల సంపత్**

**యువత భవిష్యత్ కి పునాదులు వెయ్యాలి**

**-ఎస్ఐ మధు**

**మత్తు వల్ల కుటుంబాలు నాశనం అవుతాయి**

**: సైకాలజిస్ట్ బైరి నరేష్**

**కమలాపూర్‌లో తెలంగాణ వాణి ఆధ్వర్యంలో**

**డ్రగ్స్ పై అవగాహన సదస్సు**

**కమలాపూర్, జూలై 24 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

సమాజాన్ని నిశ్శబ్దంగా కబళిస్తున్న ముప్పు ఏదైనా ఉందంటే అది డ్రగ్స్ వ్యసనమే. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని విస్తరిస్తున్న మాదకద్రవ్యాల సంస్కృతి వారి చదువు, ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో యువతలో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ వాణి దినపత్రిక ఆధ్వర్యంలో కమలాపూర్‌లో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు సమాజానికి విలువైన సందేశాన్ని అందించింది.సదస్సులో పాల్గొన్న కమలాపూర్ సీఐ నవీన్ యాదవ్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు బానిసైతే జీవితమే అంధకారమవుతుందని, యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

ఎస్ఐ మధు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు ఆరోగ్యంతో పాటు ఆర్థిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తాయని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని అన్నారు.

ప్రముఖ సైకాలజిస్ట్ బైరి నరేష్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు వ్యక్తి ఆలోచనా విధానాన్ని, కుటుంబ సంబంధాలను, సామాజిక జీవనాన్ని నాశనం చేస్తాయని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, విజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ వాణి ఎడిటర్ జెరిపోతుల సంపత్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు ఎంత దూరంగా ఉంటే సమాజం అంత ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలన్న ఆయన డ్రగ్స్‌పై పోరాటం అనేది సమాజం బాధ్యత అని డ్రగ్స్ సమస్యను కేవలం పోలీసు శాఖ లేదా ప్రభుత్వంతోనే అరికట్టడం సాధ్యం కాదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, యువత కలిసి పనిచేస్తేనే మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మించవచ్చని, యువత కలలను కాపాడాలంటే డ్రగ్స్‌కు "నో" చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

సీఓ శేషాద్రి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలు బాగుపడాలంటే డ్రగ్స్ కి దూరంగా ఉండాలన్నారు. కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో ఎలాంటి డ్రగ్స్ రాకుండా చూస్తామని అలాగే ఎవ్వరు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎంపీడిఓ గుండె బాబు, కమలాపూర్ డిప్యూటీ ఎంఆర్ఓ సత్యనారాయణ, ఆర్ఐ సమ్మయ్య, కమలాపూర్ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కౌడగాని రాజేష్, టీయుడబ్ల్యూజే యు ( హెచ్- 143 ) అధ్యక్షులు సతీష్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలసాని దేవేందర్, మూడ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, తెలంగాణ వాణి దినపత్రిక రిపోర్టర్ మోటె చిరంజీవి, మామునూరి సంపత్,అయిలయ్య, సాంబమూర్తి, కుమారస్వామీ, రామకృష్ణ,నగేష్, వంశీక్రిష్ణ, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో డమ్మీ సర్టిఫికెట్స్

**తాహసిల్దార్ సంతకం లేకుండా ముందుకు సాగిన ఫైల్స్**

**వట్ పల్లి మండల ప్రతినిధి జూలై 24 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

వట్టిపల్లి మండల్ సాయిపేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో సామాన్య ప్రజలకు ఒక్కలాగా, వాళ్ళ ప్రభుత్వం లో ఉన్నవారికి ఒక్కలాగా, వ్యవరిస్తున్న తీరు తాసిల్దార్ సంతకం, ఆర్ ఐ సంతకం లేకున్నా సర్టిఫికెట్ అప్రూవల్ ఇవ్వడం, అన్ని ప్రృఫ్స్ ఉన్న సర్టిఫికెట్ ఆపండి అని చెప్పడం, అదే అప్లికేషన్ పార్టీలతో సంబంధం లేకుండా అప్లై చేసినవారిని తాసిల్దార్ సంతకం ఉంటేనే సర్టిఫికెట్ ఇస్తాము, లేదంటే ఇవ్వము అని చెప్పడం, ఇది ప్రజా పాలకుల పని తీరు .. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులకే అంగన్వాడి టీచర్ గా అప్లికేషన్ అర్హత ఉండాలని వాళ్ల ఉద్దేశంతో మిగతా అప్లికేషన్స్ ఆపేయడం జరిగింది









